
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు
5
సోమవారం 15 ఏప్రిల్ 2024



నిధులు నీళ్లపాలు



నిండా నీరున్న సల్లలవాగు ప్రాజెక్టు

ప్రాజెక్టు కింద ఉన్న బీడు భూములు

- సల్పలవాగు ప్రాజెక్టులో నిండా నీరున్నా నిరుపయోగం
- రూ.14 కోట్లు ఖర్చు చేసినా పూర్తికాని ప్రాజెక్టు పనులు
- కాల్వల నిర్మాణంలో తీవ్ర జాప్యం...
- ప్రాజెక్టు కింద సాగుకు నోచుకోని బీడు భూములు
- సాగు భూములను కోల్పోయామంటున్న భూనిర్వాసితులు

కాసిపేట, ఏప్రిల్ 14: బీడు భూములను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 2005లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం జల యజ్ఞం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా కాసిపేట మండలా నికి నాబార్డు నిధుల నుంచి రూ.40 కోట్ల ఖర్చుతో 9 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టింది. 8 ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయి అందుబాటు లోకి వచ్చాయి. సల్పల వాగుపై కోమటిచేను వద్ద నిర్మించిన ప్రాజెక్టు మాత్రం నేటికి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. 2005లో రూ.7.6 కోట్ల వ్యయంతో 3200 ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో చేపట్టిన సల్పల వాగు ప్రాజెక్టు అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కోమటిచేను రైతులకు శాపంగా మారింది.

● నిర్మించిన ఏడాదికే ప్రాజెక్టుకు గండి

2005లో నిర్మించిన సల్పలవాగు ప్రాజెక్టుకు 2006లో కురిసిన భారీ వర్షాలకు గండి పడింది. గుత్తేదారు నిర్మించిన నాసిరకం పనుల వల్ల ఏడాదికే నాణ్యత కోల్పోయి భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. ప్రాజెక్టు కింద గూడాల ప్రజలు అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానిక నాయకుల చొరవతో ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయడంతో నిర్మాణ పనులను అదే ఏడాది పూర్తి చేశారు. ఆయకట్టు నిర్మాణ పనులను పూర్తి చేసి బీడు భూములకు నీరందించాలని రైతులు ఆందోళన చేపట్టారు. 2008లో అప్పటి ప్రభుత్వం రూ.1.50 కోట్ల నిధులను విడుదల చేసింది. ఆయకట్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండా నిధులు కాజేశారనే విమర్శలు ఉన్నాయి. సల్పల వాగు ప్రాజె క్టు కాలువ నిర్మాణ పనులను చేపట్టాలని రైతులు ఆందోళన చేయడంలో 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రూ.3 కోట్ల నిధులను విడుదల చేసిం ది. అయినా కాలువల నిర్మాణ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

● ప్రాజెక్టు పూర్తయితే 3200 ఎకరాలకు సాగు నీరు

సల్పలవాగు ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితే 3200 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీంతో సమీప గిరిజన గూడాల్లోని బీడు భూము లు సస్యశ్యామలంగా మారనున్నాయి. ప్రాజెక్టు కుడి కాలువ కింద రేగుల గూడెం, గురువాపూర్, చిన్న ధర్మారం, గోండుగూడ, పెద్ద ధర్మారం వరకు భూములకు సాగు నీరందించవచ్చు. అలాగే ఎడమ కాలువ ద్వారా దుబ్బ గూడెం, గుండ్లపాడ్, సంద్రల్‌పాడ్, పెద్దనపల్లి, నాయకపుగూడ వరకు నీరందించవచ్చని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రాజెక్టు నిండా నీరున్నప్పటికీ గుంట భూమి తడవకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువల నిర్మాణ పనులను పూర్తి చేసి సాగునీరందించాలని రైతులు కోరుతున్నారు

● చేపల పెంపకానికే ఉపయోగం

సల్పలవాగు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.14 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టు కేవలం చేపల పెంపకానికి మాత్రమే ఉపయోగపడుతుందనే విమర్శలు ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణంతో బీడు భూములకు నీరు వస్తుందని ఆశపడి 200 ఎకరాల సాగు భూములను ప్రాజెక్టు కోసం ఇచ్చారు. కానీ 19 ఏండ్లు గడిచినా భూములకు నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీడు భూములకు నీరందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

సాగు భూములను కోల్పోయాం



- సంకూరి రాము, రైతు , కోమటిచేను

బీడు భూములు సాగవుతాయని ఆశపడి ప్రాజెక్టు కోసం 5 ఎకరాల పొలాన్ని ప్రభుత్వానికి ఇచ్చాను. కానీ 19 ఏండ్లు గడిచినా ఇప్పటికి నీరు రావడం లేదు. అప్పుడు భూమికి ఎకరానికి రూ.30 వేలు చెల్లించారు. సల్పలవాగుకు కరెంటు మోటారు పెట్టి వ్యవసాయం చేసి మంచి దిగు బడి సాధించాను. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ విలువైన భూములను ఇచ్చి నష్టపోయాం. ప్రాజెక్టు పనులను పూర్తి చేసి నీరందించాలి.

భూసేకరణలో అభ్యంతరాలున్నాయి

- రవీందర్, సాగునీటిపారుదల శాఖ ఏఈ

కాలువల నిర్మాణం కోసం తీసుకున్న భూసేకరణలో రైతుల వద్ద నుంచి తీవ్ర అభ్యంతరాలు రావడంతోనే కాలువల నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగు తుంది. దీనిపై రైతులతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. సమస్యలను పరిష్క రించి సాగు నీటిని అందించేందుకు కృషి చేస్తాం.

రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్



మందమర్రి, నస్పూర్, మంచిర్యాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేస్తున్న ఎమ్మెల్యేలు వివేక్, ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ సంతోష్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 14: దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం హక్కులు లభించాయన్నారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ జిల్లా ఉపసంచాలకులు పోటు రవీందర్, కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, డీఆర్‌డీవో కిషన్, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, వయోజన విద్యాధికారి పురుషోత్తం, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మందమర్రిటౌన్: అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. పట్టణంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, వెంకట్రావు, రాంబాబు, వీరస్వామి, రవీందర్, నరేష్, వాసాల సంపత్, జగదీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు సొత్కు సుదర్శన్, కిరణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మాలమహానాడు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మందమర్రిలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. మందమర్రిలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తానని తెలిపారు.

చెన్నూరు: అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. పాత బస్టాండ్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల వారికి ఎంతో మేలు చేశారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వెంకటి, పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలోని ఆవడం, బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. నాయకులు లక్ష్మణ్, అమ ర్‌సింగ్, శ్రీనివాస్, తిరుపతి, మల్లేష్, బలరాం రెడ్డి పాల్గొన్నారు. సుంకరిపల్లిలోని నేతకానివాడలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లతో పాటు స్వీట్‌లను కాంగ్రెస్ నాయకుడు దుర్గం రాజు అందజేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు పోరాటాలు చేయడమే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. మేకల దాసు, ఖలీందర్ అలీఖాన్, మల్లయ్య, నగేష్, రాజేశ్వర్, పోచన్న, శంకరయ్య, లక్ష్మణ్, సారంగపాణి, సురేష్, చంద్రమోహన్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలకంటేశ్వర్‌రావు ఐబీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గజెల్లి వెంకటయ్య, వాకర్లు, సింగరేణి విశ్రాంత కార్మికులు పాల్గొన్నారు.

నస్పూర్: సీసీసీ కార్నర్ వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ చిట్యాల సతీష్, సీపీఐ పట్టణ కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు, నాయకులు కారుకూరి నగేష్, రాజేశ్వర్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తాళ్ళపల్లి పునరావాసకాలనీ చౌరస్తాలో పంచశీల జెండాను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య ఆవిష్కరించారు. మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు సునిల్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు సమ్మయ్య, తీగల్ పహాడ్‌లో నేతకాని సంఘం మండల అధ్యక్షుడు రాజం, ప్రధాన కార్యదర్శి రాజలింగు అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేశారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్, నియోజకవర్గం అధ్యక్షుడు రామస్వామి, నివాళులర్పించారు. మాలసంక్షేమం సంఘం ర్యాలీ నిర్వహించారు.

ఏసీసీ: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్‌లను తొలగించేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తు న్నాడని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, పెద్దపల్లి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ ఐబీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎస్‌జీవో భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గడియారం శ్రీహరి, రామ్మోహన్, పొన్న మల్లయ్య, బాపురావు, గోపాల్ పాల్గొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంఘం కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుర్రాల రాజవేణు, కిరణ్, దేవదాస్ పాల్గొన్నారు. ఇంటిగ్రేటేడ్ బాలుర వసతి గృహంలో చిప్పకుర్తి శ్రీనివాస్, క్రాంతికుమార్, నితీష్, ప్రసాద్ పాల్గొన్నారు. ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకుడు జంగపెల్లి రామస్వామి, చంద్రశేఖర్, సురేందర్ నివాళులర్పించారు. కుమరంభీం సేవా సమితి ఆధ్వర్యంలో జెడ్పీ బాలుర పాఠశాల మైదానంలో జయంతి వేడుకలను నిర్వహించారు. మాల మహానాడు నాయకులు సుధీర్, మధు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్, ఎంపీవో అనిల్‌కుమార్, శివాజీసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్రావుపల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా నేతకాని సంఘం అధ్యక్షుడు పొట్టాల నాగరాజు, అరవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీటీసీ లింగస్వామి, రాజయ్య పాల్గొన్నారు. గంగపెల్లిలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భీమిని: వీగాం, వడాల, భీమిని, అక్కళ్లపల్లి గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అక్కళ్లపల్లిలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరిలక్ష్మణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పతాకాన్ని ఆవిష్కరించి బుద్ధవిహార్‌లో పూజలు చేశారు.

వేమనపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రణయ్, మహబూబ్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: కాంటా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, మాల మహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్, పట్టణాధ్యక్షుడు ప్రతాప్, చంద్రశేఖర్, చక్రధర్, సమ్మయ్య, గోపాల్, రవికుమార్, గోపి పాల్గొన్నారు. 11వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

తాండూర్: ఐబీ కేంద్రంతోపాటు గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాడి పోశం, విజయ్‌కుమార్, దుర్గం శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, కృష్ణదేవరాయలు, పాల్గొన్నారు.

హాజీపూర్: తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో రాములు అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్‌డీవో కిషన్, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఏపీఎం రాజన్న, ఆర్ఐలు మంగ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: మల్లంపేటలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ మంత్రి సురేఖరా మయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఎంపీటీసీ శంకరయ్య, కుమ్మరి రాజేందర్, జాడి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రొయ్యలపల్లిలో నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర నాయకుడు జుమ్మిడి గోపాల్ నివాళులర్పించారు.

నెన్నెల: నెన్నెల బస్టాండ్ వద్ద పంచశీల జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గట్టు రాజయ్య శివలింగయ్య, చక్రవర్తి, బానేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీడీవో రాజేశ్వర్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ రవీందర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. సారంగపల్లి, ఆదిల్‌పేట, మామిడిగట్టు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆదిల్‌పేటలో జెడ్పీటీసీ రవి పాల్గొన్నారు.

కాసిపేట: కాసిపేట, దేవాపూర్, కోమటిచేను, మల్కేపల్లిలోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం, నాయకులు బన్న లక్ష్మణ్‌దాస్, దాగం మల్లేష్‌పల్లె మల్లయ్య, కిష్టయ్య, భూమయ్య, పాల్గొన్నారు. ముత్యంపల్లి క్రీడా మైదానానికి అంబేద్కర్ క్రీడా మైదానంగా నామకరణం చేశారు. మండల వైస్ ఎంపీపీ పుస్కూరి విక్రమ్‌రావు, బోయిని తిరుపతియాదవ్, ఆడె బాదు, పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగయ్య, లక్ష్మణ్, దేవాజీ, మాజీ సర్పంచు వెంకటేష్ పాల్గొన్నారు.

జన్నారం: జన్నారంలోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ నాయకుడు చంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. భరత్‌కుమార్, జెడ్పీటీసీ చంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ పంకజ, ప్రభుదాస్, మధుసూదన్ రావు, శంకరయ్య, మోహన్‌రెడ్డి, ఆలీ, నరసింహులు, నరసయ్య, సత్యనారాయణ, నరసయ్య పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్: అంబేద్కర్ విజ్ఞాన మందిరం నుంచి బస్టాండ్ మీదుగా ఉత్కూరులోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ మాలాధారణ చేసిన ఆకెనపల్లి శిల్పతిని సన్మానించారు. అచ్చన్న రాజన్న, నారాయణ, లింగన్న, చిన్నన్న, నారాయణ, రాందాస్, రాజు, రమేష్, నర్సయ్య, విక్రమ్, కాంతయ్య, పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

అంబేద్కర్ చూపిన బాటలో అందరూ పయనించాలి



దండేపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

దండేపల్లి, ఏప్రిల్ 14: భారతరత్న అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని, అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలివినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం దండేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినోద్‌కుమార్ సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తే, మనం ఆయన విగ్రహాలు పెట్టి చేతులు దులుపుకుంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలో మైనార్టీలో ఉన్న వర్గం పాలిస్తుంటే 93 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలు కేవలం ఓట్ల కోసం, నాయకుడి మెప్పు కోసం పని చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. అందరు కలిసికట్టుగా ఉంటే రాజ్యాధికారం తమకు దక్కుతుందన్నారు. ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులుండేలా రాజ్యంగం రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అన్ని కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శు లింగంపల్లి బాపు, రాజన్న, ఓయూ విద్యార్థి నాయకుడు శ్రీకాంత్, డాక్టర్ రేఖ, గోళ్ల రాజమల్లు, అంజన్న, ఖాసీం, సుభాష్, దయకర్, సత్తయ్య పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ముగ్గులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాములు

హాజీపూర్, ఏప్రిల్ 14: అర్హులైన వారందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో రాములు, డీఆర్‌డీవో కిషన్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఓటు ఆవశ్యకతను తెలిపే ముగ్గులు వేశారు. అనంతరం ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేసి సరైన నాయకున్ని ఎన్నుకుంటేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, ఆర్ఐలు మంగ, ప్రభు, ఏపీఎం రాజన్న, ఏపీవో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హాజీపూర్, ఏప్రిల్ 14: గుడిపేట, నంనూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం డీఆర్‌డీవో కిషన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించామన్నారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, ఆర్ఐలు మంగప్రభు, డీపీఎం వేణు, సెంటర్ ఇన్‌చార్జీ జలజరాణి, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

భీమారం, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ రాములు పేర్కొన్నారు. ఆదివారం ఆరేపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

ఏసీసీ, ఏప్రిల్ 14: జిల్లా కేంద్రంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం పాత మంచిర్యాలలోని మున్సిపల్ క్రీడా మైదానంలో మంచిర్యాల్ ప్రీమియల్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు బొలిశెట్టి సునీతకిషన్, వేముల సంజీవ్, రామగిరి బానేష్, పూదరి సునీత ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు తిరుపతి, ప్రభాకర్, హేమలత, రజిత, లావణ్య, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

హాజీపూర్, ఏప్రిల్ 14: వేంపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన దొబ్బల రమేష్, మాజీ ఉపసర్పంచు తిరుపతి, శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి, దెబ్బటి రాజన్న, బాబు, మల్లేష్‌లు వారి అనుచరులతో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.

తలంబ్రాల కార్యక్రమం

జైపూర్, ఏప్రిల్ 14: కిష్టాపూర్‌లో ఆదివారం శ్రీరామ తలంబ్రాలను గోటితో ఒలిచే కార్యక్రమాన్ని ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయ్‌కిరణ్, గణేష్, మనోహర్‌రెడ్డి, సుజాత, సుప్రియ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

హాజీపూర్, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావులు పేర్కొన్నారు. ఆదివారం గడ్‌పూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లిప్రజలను ఓట్లు వేయాలని కోరారు. మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తోనే ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

బీజేవైఎం మండల కార్యవర్గం

దండేపల్లి, ఏప్రిల్ 14 బీజేవైఎం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య తెలిపారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఎర్రం నరేష్, ప్రధాన కార్యదర్శిగా దార శేఖర్, ముత్తె ఉమేష్, ఉపాధ్యక్షులుగా తోట రవీందర్, మేకల ప్రశాంత్, బుద్దె శివప్రసాద్, అలిశెట్టి అరుణ్‌కుమార్, ఆక్కల కిరణ్, కార్యదర్శిగా పిట్టల సాయిరాం, మడావి పురుషోత్తం, లక్ష్మన్, జెల్లాపల్లి వెంకటేష్, పిట్టల శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా రావుల మహేష్‌తో పాటు కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు.

లాడ్జిలో మట్కా ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

ఏసీసీ, ఏప్రిల్ 14: మంచిర్యాల పట్టణంలోని దివ్య లాడ్జిలో ఆదివారం రాత్రి ఆన్‌లైన్‌లో మట్కా ఆడుతున్న బెల్లంపల్లికి చెందిన నెర్ల రవికుమార్, నితీష్‌దువ్వే, దేవరకొండ సందీప్, కల్లంపల్లి శశిలను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. మట్కా ఆడుతున్నారనే సమాచారం మేరకు పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.2 వేల నగదు, నాలుగు మొబైల్ ఫోన్‌లు, మట్కా చార్టులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లాడ్జి ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

జన్నారం, ఏప్రిల్ 14: మండలంలోని టీజీపల్లి గ్రామం వద్ద అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో వెళ్లి 20 క్వింటాళ్ల బియ్యంతోపాటు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




















అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

ఏసీసీ, ఏప్రిల్ 14 : మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ చెందిన ఇల్లందుల వెంకటేశ్వర్లు(34) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం మంచిర్యాల లోని బంధువుల ఇంటికివచ్చి రాత్రి ముఖ రాం చౌరస్తాలో స్నేహితున్ని కలుస్తానని చెప్పి వెళ్లాడన్నారు. మంచిర్యాల రైల్వేస్టేష న్‌లో గాయపడగా ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆదివారం హైదరాబాద్‌కు తరలి స్తుండగా మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య శ్రీలేఖ, కొడుకు, కూతురు ఉన్నారన్నారు. మృతుడి భార్య ఫిర్యాదుమేరకు అనుమా నాస్పద మృతిగా కేసుదర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

తాండూర్, ఏప్రిల్ 14 : అక్రమంగా ఇసుక తరలిస్తున్నలారీని ఆదివారం సీజ్ చేసినట్లు ఎస్ఐ జగదీష్‌గౌడ్ తెలిపారు. ఎటు వంటి అనుమతులు లేకుండా మంచిర్యాలకు చెందిన సాగి రవీందర్ అనే వ్యక్తికి చెందిన లారీలో ఇసుకను రెబ్బెన నుంచి మంచిర్యాలకు తరలిస్తుండగా బోయపల్లి వద్ద పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



కోర్విచెల్మలో ప్రచారం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, సంజీవరావుకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

దండేపల్లి, ఏప్రిల్ 14: ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకుండా పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభు త్వం మోసం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. ఆదివారం కోర్విచెల్మ, ముత్యంపేట గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని ఇంటిం టా ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు రూ.2500, రూ.15వేల రైతు భరోసా, 2లక్షల పంట రుణమాఫీ, వరికి 500 బోనస్ కల్పిం చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రజనేష్‌జైన్, రాజయ్య, సురేందర్, శ్రీనివాస్, గురు వయ్య, భీమ్‌రావు, తిరుపతి, పాల్గొన్నారు.

కోటపల్లి: కోటపల్లి, సర్వాయిపేట గ్రామాలకు చెం దిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో బీజే పీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన కందుల వెంకటేష్, రాళ్లబండి శ్యాంసుందర్, రాకేష్, కొట్టె సత్యనారాయణ, పవన్, శ్రీకాంత్, కృష్ణ, రవికిరణ్, శంకర్, సాయి ఎంపీపీ మంత్రి సురేఖరామయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి రఘునాథ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మందమర్రిరూరల్: నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అయితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పేర్కొ న్నారు. సండ్రోన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన చేరి కల సభకు ఆయన హాజరయ్యారు. మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడు సంజీవరావుతోపాటు 200 మంది బీజేపీలో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వా నించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అ మలు చేస్తుందన్నారు. సుంకరి రాజేందర్, రఘు నాథ్, గోనె శ్యాంసుందర్‌రావు, మల్లారెడ్డి, ఏమాజీ, వెంకటేశ్వర్‌గౌడ్, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: కేంద్రంలో మళ్లీ అధికారం బీ జేపీదేనని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బా బు తెలిపారు. డీవీ దీక్షితులు, ఆరు ముల్ల పోశం, మల్లారెడ్డిలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

వడ్డీ వ్యాపారుల ఇండ్లలో సోదాలు



వ్యాపారి ఇంట్లో తనిఖీ చేస్తున్న ఎస్ఐ

లక్షెట్టిపేటరూరల్, ఏప్రిల్ 14: తిమ్మాపూర్, లక్షెట్టిపేట, కొత్తూరు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాలతో పాటు చిట్టీలు నిర్వహిస్తున్న వారి ఇండ్లలో ఆదివారం పోలీసులు తనిఖీలు చేశారు. తిమ్మాపూర్‌లో మండె సత్యం ఇంట్లో తనిఖీచేసి అతనివద్ద ఉన్న 31ఖాళీ ప్రామిసరీ నోట్లు, 38బాండ్‌పేపర్లు, ఒకచెక్కును స్వాధీనం చేసుకొన్నారు. వడ్ల వాడకు చెందిన ఆవుల సత్యవతి, వద్ద రూ.26,65,000 విలువగల 31ప్రామిసరీ నోట్లు, 2చెక్కులు స్వాధీనం చేసుకున్నారు. సీఐనరేందర్ మాట్లాడుతూ అను మతులు లేకుండా ఫైనాన్స్‌లు నిర్వహించినా, అధిక వడ్డీ లతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. అధికవడ్డీ రేట్లతో సామాన్యు లపై దౌర్జన్యంచేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎస్ఐలు చంద్రకుమార్, స్వరూపర్ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పలు ఫైనాన్స్‌లు వడ్డీ వ్యాపారులపై ఆదివారం రాత్రి తనిఖీలు చేశారు. విద్యానగర్‌కు చెందిన నస్పూరి వెంకటేశ్వర్లు అనుమతులు లేకుండా చిట్టీలు నడుపుతున్నందున అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

నస్పూర్: నస్పూర్‌పట్టణంలో అక్రమంగా వడ్డీ వ్యాపా రం, చిట్టీలు, ఫైనాన్స్ నిర్వహిస్తున్న కేంద్రంపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. సీఐ ఆకుల అశోక్, ఎస్సై రవి కుమార్‌లు రిటైర్మెంట్ కాలనీ మెయిన్ రోడ్‌లో అనుమతులు లేకుండా చిట్టీలు, వడ్డీ వ్యాపారం నడిపి స్తున్న సంగ రాజమౌళిపై కేసు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ. 40వేల నగదుతో పాటు ప్రామిసరీ నోట్లు, చెక్కులు, ఏటీఎం కార్డులు, రికార్డులను, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవి కుమార్ తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



వేమనపల్లిలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

వేమనపల్లి, ఏప్రిల్14: రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి బీఆర్ఎస్ విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. పెద్దప ల్లి ఎంపీగా తనను గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు, ఎంపీపీ కోలి స్వర్ణలత, వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, మధుకర్, బాపు, మొండి, వెంకటేశం, మధుకర్, పాల్గొన్నారు.

కన్నెపల్లి: బీఆర్ఎస్‌తోనే ప్రజల సంక్షేమం సాధ్య మవుతుందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్య ర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జెడ్పీ టీసీ సత్యనారాయణ, మాజీ సర్పంచు పుల్లూరి రాజ య్య, శ్రీరామరావు, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



మల్లేష్ (ఫైల్)

బెల్లంపల్లి, ఏప్రిల్ 14: బెల్లంపల్లి సమీ పంలోని కల్వరీ చర్చి వెనుక ఉన్న రైలు పట్టాలపై ఆదివారం గుర్తు తెలియని రైలు కింద పడి పెద్దన పల్లికి చెందిన బన్న మల్లేష్ (49) ఆత్మ హత్యకు పాల్పడి నట్లు రైల్వే ఎస్ఐ సుధాకర్ తెలిపారు. కుటుంబీకులు తెలిపిన వివ రాల ప్రకారం మల్లేష్ మద్యానికి బానిసై అప్పులు చేశాడని తెలిపారు. కొన్ని రోజులుగా మానసిక స్థితి కోల్పోయాడని, రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలి పారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



రాజేష్ (ఫైల్)

జన్నారం, ఏప్రిల్ 14 : ధర్మారం పంచాయతీ పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజేష్(30) విద్యుదా ఘాతంతో మృతిచెందాడు. ఎస్ఐ రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం ఆది వారం రాజేష్ బాదం పల్లి గ్రామానికి చెందిన బెడద కిష్టయ్యతో చేపలు పట్టేందుకు బాదంపల్లి గోదావరి నదికి వెళ్లాడు. అక్కడ సర్వీసు వైరును జాయింట్ చేయాలని రాజేష్‌ను కోరగా నదిలోకి దిగి సర్వీసు వైరును కలుపుతుండగా కిష్టయ్య విద్యుత్ స్టార్టర్‌ను ఆన్‌చేయడంతో విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. భార్య తేజస్విని అలియాస్ లతిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనస్థలాన్ని లక్షెట్టి పేట సీఐ నరేందర్ సందర్శించారు.

రైలులో వివాహిత మృతి

ఏసీసీ, ఏప్రిల్ 14: బెల్లంపల్లిలోని కల్వరి చర్చికి వచ్చిన ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా తాండూర్ మండలం సంత కొవ్వూరు గ్రామానికి చెందిన పడమటింటి లక్ష్మీదేవి(35) ఆదివారం మృతి చెందింది. రైల్వే కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం స్వగ్రామా నికి వెళ్లడానికి బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు వెళ్లే రైలు ఎక్కింది. జనరల్ టికెట్‌తో ఏసీ కోచ్‌లో ఎక్కడంతో టీసీ జనరల్ బోగిలోకి వెళ్లాలని సూచించారు. మందమర్రి రైల్వేస్టేషన్‌కు చేరుకునే సరికి అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. మంచి ర్యాల రైల్వేస్టేషన్‌లో రైలు ఆగిన అనంతరం మహిళను కిందకుదించి పరీక్షించగా అప్పటికే మృతిచెందింద న్నారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించినట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

కోటపల్లి, ఏప్రిల్ 14: ఆల్గామలో ఆదివారం నాటుసారా స్థావరాలపై ఎస్ఐ రాజేందర్, పోలీసు లు దాడులు నిర్వహించారు. 1200 లీటర్ల బెల్లం పానకంతోపాటు 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం



ఏసీసీ, ఏప్రిల్ 14: మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఐబీ చౌరస్తాలోని బార్ సమీపంలో మద్యం తాగిన మత్తులో కొందరు యువకులు గొడ వపడ్డారు. అక్కడే ఉన్న జాఫర్‌నగర్‌కు చెందిన మరో యువకుడు గొడవ పడు తున్న వారిని ఆపే ప్రయత్నం చేశాడు. యువకులు ఆగ్రహానికి గురైన ఆపే ప్ర యత్నం చేసిన యువకుడిపై తిరగబ డ్డారు. దీంతో వారి నుంచి తప్పించుకునే క్రమంలో పరిగెత్తుతూ కిందపడడంతో యువకుడిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. క్రికెట్ బ్యాట్, వికెట్లతో కొట్టి పారి పోయారు. గాయాలపాలైన యువకున్ని స్థానికులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులను వివరణ కోరగా జాఫర్‌నగర్‌కు చెందిన బాధిత యువకుడు సద్దాం ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



కెరమెరి ఎంపీడీవో కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న అధికారులు



వాంకిడిలో పూలమాల వేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు



చింతలమానేపల్లిలో పంచశీల జెండాను ఎగరేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 14: ఆసిఫాబాద్ పట్టణంలో హెచ్ఆర్‌సీసీఐ ఆధ్వర్యంలో, ఆర్టీసీడిపో ఆవరణలో ఆదివారం అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పంచశీల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, డబ్బెటిశ్రీనివాస్, తులసీదాస్, రాజేశ్వర్, సతీష్, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో, నిశాని గ్రామపంచాయతీలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ వివేక్‌తోపాటు కార్యాలయాల సిబ్బంది, ఎంపీవో అంజద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: వాంకిడిలో, పలుగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులు అర్పించి పంచశీలజెండాలను ఆవిష్కరించారు. అనంతరం జైత్వాన్ బుద్ధవిహార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ విమలాబాయి, నాయకులు అశోక్, జయరాం, నారాయణ, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ కార్యాల యాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, కిష్టయ్య, భూమయ్య, శ్రీనివాస్, శంకర్, కిష్టయ్య, ధరము, సుధాకర్, అశోక్, రమేష్, నరేష్, శోభన్, రవి, పవన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్: మండలకేంద్రంలోని కరుణా బౌద్ధ విహార్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని లింగా పూర్ గ్రామ ప్రజలు, కరుణా మహిళామండలి సభ్యు లు ఘనంగా జరుపుకున్నారు.

జైనూర్: మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పంచశీల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీచైర్మన్ కనక యాదవ్‌రావు, సహ కార సంఘం చైర్మన్ కోడప్పా హన్ను పటేల్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ జిల్లా చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్, లాలా, మెస్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.



బెజ్జూరులో నివాళులు అర్పిస్తున్న యువకులు

సిర్పూర్(యు): మండల కేంద్రం లోని గాంధీచౌక్‌లో అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పాములవాడ, మహగాం తది తర గ్రామాల్లో కూడా జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీచైర్మన్ ఆత్రం భగవంత్ రావు, డాక్టర్ కాంబ్లే కేశవ్, గోడం సేద్మరావు, పెందోర్ శంకర్, మాజీ సర్పంచులు పెందోర్ నాగోరావు, ఆత్రం రాజేశ్వర్, సలాం రాజేశ్వర్, ఆర్క నాగో రావు, వీటీడీఏ చైర్మన్ కుమ్ర భీంరావు, భూపతి తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: మండల కేంద్రంతోపాటు కర్జవెల్లి, గూడెం, రణవెల్లి, బాబాసాగర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో యువజన సంఘం, మహిళా నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. గ్రామాల్లో జెండాలు ఎగురవేసి ర్యాలీలు నిర్వహించారు. కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయపార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దహెగాం: గ్రామాల్లో, ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, నాయకులు ధనుంజయ్, తిరుపతిగౌడ్, శంకర్, భీమన్న,తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని అంబే ద్కర్ భవనంలో అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండుఏరియా, ఎస్టీకాల నీతోపాటు తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసు పత్రుల్లో, గ్రామపంచాయతీల్లో అంబే ద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘంనాయకులు, తహసీల్దార్, ఎంపీడీవో, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో అంబేద్కర్‌విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పంచశీలజెండాను ఆవిష్కరించి శాంతిర్యాలీలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న, నాయ కులు లహన్‌రాజ్, రాంచందర్, నాగన్న, శ్రీనివాస్, ప్రభాకర్, మదుకర్, సతీష్ పాల్గొన్నారు.

రెబ్బెన: మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. పంచశీలజెండాను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జడ్పీటీసీసంతోష్, ఎంపీపీ సౌందర్య, వైస్ఎం పీపీ సత్యనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ సంజీవ్‌కు మార్, వైస్‌చైర్మన్ మహేష్, ఎంపీటీసీ మధునయ్య, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో అంబే ద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాల్లో జెండాలు ఎగరవేసి ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ విశ్వ నాథ్‌తోపాటు అంబేద్కర్‌సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయపార్టీల నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



దహెగాంలో పాల్గొన్న గ్రామస్థులు



తిర్యాణిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



సిర్పూర్(టి)లో జెండా ఎగరేస్తున్న నాయకులు



పెంచికలపేటలో ర్యాలీ



సిర్పూర్(యు) పాములవాడలో పూలమాలలు వేస్తున్న నాయకులు


ఇప్పపూలను సేకరిస్తున్న మహిళలు

అడవే ఆధారం

- అటవీ ఉత్పత్తులతో ఆదివాసీలకు అండ
- ఇప్పపువ్వు, జీడి గింజల సేకరణ
- ఉపాధి పొందుతున్న గిరిజనులు

కెరమెరి, ఏప్రిల్ 14: అడవులనే నమ్ముకుని అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసీలు తమ సంప్రదాయ అటవీ ఉత్పత్తులను సేకరిస్తున్నారు. అడవి తల్లి ఏదో ఒక రూపంలో వారికి ఆసరా కలిగిస్తోంది. ఇప్పపూలు, జీడి గింజలు, తునికాకు, తునికి పండ్లు, మొర్రిపండ్లు, పాల పలుకులు అందిస్తూ వారిని కొంత ఆర్థికంగా బలపడేలా చేస్తోంది. వాటిని సేకరించేందుకు ఆదివాసులు వేకువ జామునే నిద్రలేచి పిల్లాపాపలతో కలిసి అడవిబాట పడుతున్నారు. జిల్లాలోని కెరమెరి, జైనూరు, సిర్పూర్ (యు), లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, సిర్పూర్(టి), పెంచి కలపేట, బెజ్జూరు అడవుల్లో అటవీఉత్పత్తులు లభిస్తు న్నాయి. ముఖ్యంగా కెరమెరి మండలంలో అధికంగా అడ వులు ఉండడం వల్ల సాకడ, సాంగ్వీ, కొప్పగూడ, పిట్ట గూడ, కేలి(కె), లెండిగూడ, మెట్టపిప్పిరి, మోడి, చాల్‌బాడి, జోడేఘాట్, పాట్నాపూర్ తదితర గ్రామాల ఆదివాసులు తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు ఇప్పపూలు, జీడి గింజలు సేకరంచడంలో నిగమ్నమవుతున్నారు. మరి కొద్ది రోజుల్లో తునికాకు సేకరణ కూడా ప్రారంభం కానుంది.

● ఆర్థికంగా వెసులుబాటు..

వేసవి కాలం వచ్చిందంటే గిరిజనులకు పండుగే. ఈ కాలంలో ఇప్పపూలు విరివిగా లభిస్తాయి. వేకువజామునే అడవికి వెళ్లిన ఆదివాసులు ఇప్పపూల చెట్టుకింద గంటల తరబడి కూర్చుని వాటిని బుట్టలో ఏరుతారు. అనంతరం పూలను ఇంటికి తీసుకువచ్చి ఎండలో ఆరబెట్ట మార్కెట్‌లో విక్రయిస్తారు. ప్రస్తుతం అత్యధిక గ్రామాల్లో ఏ ఇంటికి వెళ్లినా ఇప్పపూలు ఆరబెట్టిన దృశ్యాలు మనకు కనిపి స్తాయి. కొందరు వీటిని విక్రయించి ఆర్థికంగా లాభపడు తుంటే, మరికొందరు వంట చేసుకుని ఆరగిస్తారు. కానీ ఇంత కష్టపడి సేకరించిన ఇప్పపూలకు మార్కెట్‌లో మాత్రం ఆశించినంత డిమాండ్ లేదు. జీసీసీ ఆధ్వర్యంలో గతంలో కిలోకు రూ.20చొప్పున కొనుగోలు చేశారు. ఈ ఏడాది కిలోకు రూ.30చొప్పున విక్రయిస్తున్నామని పేర్కొం టున్నారు. ఎంతో కష్టపడి సేకరించిన ఇప్పపూలకు ఆశిం చిన ధర లేకపోవడంపై ఆదివాసీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

● జీడి గింజల సేకరణ..

వేసవి కాలంలో అడవిలో లభించే పండ్లలో జీడి పండు ఒకటి. ప్రస్తుతం ఆదివాసీ మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అడవిలో జీడిపండ్ల సేకరణలో తలమునుకలయ్యారు. చెట్ల చివరన కొమ్మలపై జీడిగింజ, దానికి ఆనుకుని ఉన్న కాయ కాసిన కొద్ది రోజులకు పసుపు రంగులోకి మారి పండుగా తయారవుతుంది. వాటిని వెదురు కంకతో తెంపుతారు. నల్లగా ఉన్న గింజల నుంచి జాగ్రత్తగా పండును తుంచి ఆరబెట్టి తింటారు. అప్పటిక ప్పుడు తినాలంటే నిప్పుల్లో కాల్చి చల్లార్చిన తరువాత తింటే ఎంతో రుచిగా ఉంటుంది. నల్లగా ఏర్పడిన జీడిని మార్కెట్‌లో విక్రయిస్తారు. జీడి గింజలు కిలో రూ.30కి మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు.

సంస్కృతీ సంప్రదాయలను పరిరక్షించాలి


వివాహ వేడుకలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

సిర్పూర్(యు), ఏప్రిల్ 14: ఆదివాసీలు తమ సంస్కృతీ, సంప్రదాయలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్, మాజీమంత్రి రామన్న, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థులు గోడం నగేష్, ఆత్రం సక్కు, ఆత్రం సుగుణ అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలో ఆత్రం భగవంత్‌రావు ఆదివాసీ నాయకుడి కుమారుడి వివాహానికి వారు వేర్వేరుగా హాజరై వధూవరులను దీవించారు. ఆదివాసీ సంస్కృతీ, సంప్రదాయలు అతిప్రాచీనమైనవి అన్నారు. ఈ కాలంలో సైతం తమ సంప్రదాయబద్ధంగా అన్నిరకాల వేడుకలు నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మర్సుకోల సరస్వతీ, ఎంపీపీలు పంద్ర జైవంత్‌రావు, తోడసం భాగ్యలక్ష్మి, వివిధమండలాల జప్పీటీసీలు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెంగాళీ నూతన సంవత్సర వేడుకలు


బెంగాళీలకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14: బెంగాళీ నూతన వేడుకలు ఆదివారం ఈసుగాం బెంగాళీ క్యాంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో బెంగాళీలు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింక మృతి


మృతి చెందిన జింక

రెబ్బెన, ఏప్రిల్ 14: రెబ్బెన మండలం గోలేటి గ్రామశివారులో ఆదివారం కుక్కలదాడిలో జింక మృతిచెందింది. ఈ విషయాన్ని గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం మృతిచెందిన జింకను అటవీశాఖ అధికారులు పరిశీలించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 14: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నుంచి ఈనెల 20 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు లీడింగ్‌ఫైర్ ఆఫీసర్లు సంపత్, సతీష్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌లో జెండాను ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించారు. అగ్నిమాపకశకటాలు, యంత్రసామగ్రి ప్రదర్శణ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణలో భాగంగా అమరులైన సిబ్బందికి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారంరోజులపాటు అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే నియంత్రణకోసం చేపట్టాల్సిన ప్రాథమిక చర్యలు, నియంత్రణ విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా బస్టాండు, రైల్వే స్టేషన్, పార్కు, మార్కెట్‌ఏరియాలతోపాటు ఎల్‌పీజీగ్యాస్ వినియోగదారులకు, విద్యుత్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వర్, విలాస్, కుమారస్వామి, మహేష్, జనార్ధన్, తులసీదాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాల అధికంగా జరుగుతాయని, ఈవిషయంలో అంతాఅప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకు ముందు అగ్నిమాపకశాఖ అమరవీరులకు మౌనంపాటించారు. విద్యార్థులకు అగ్నిమాపకప్రమాదాల నివారణపై అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


అగ్నిప్రమాదాల నివారణపై అవగాహణ కల్పిస్తున్న అధికారులు

అసమానతలను రూపుమాపిన మహనీయుడు అంబేద్కర్


కలెక్టరేట్‌లో నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, తదితరులు


ఆసిఫాబాద్‌లో పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి


కాగజ్‌నగర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ బాబు


కాగజ్‌నగర్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండేవిఠల్, కోనేరు కోనప్ప తదితరులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14: ప్రజాస్వామ్యం బలోపేతం కావడం, అసమానతలను రూపుమాపడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, అణగారినవర్గాల అభ్యున్నతికోసం విశేష కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారిభిక్షపతి, ఏఎస్పీ ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంవద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిఠల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకోసం అంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ అంబేద్కర్ బాటను ఎంచుకోవాలన్నారు. జడ్పీఇన్‌చార్జ్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ నిరుపేదల తలరాత మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. డీఈవో అశోక్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్‌ఆశయ సాధనకోసంపోరాడాలన్నారు. అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలవేశారు. విశ్రాంతఉద్యోగుల సంఘం, పీఆర్టీయూటీఎస్, ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్, డీఆర్సీ భవనంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబ్రహం జయదేవ్, ప్రసాద్, పీఆర్టీయూజిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్‌నాయకులు డీఈ,ఏడీఈ పాల్గొన్నారు.

జార్జిరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి


ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆసిఫాబాద్ రూరల్/తిర్యాణి, ఏప్రిల్ 14: జార్జిరెడ్డి జీవితచరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఆదివారం జార్జిరెడ్డి జయంతిని ఆసిఫాబాద్ పట్టణం, తిర్యాణిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు తిరుపతి, రోజ, హరిశ్చంద్రప్రసాద్, ప్రశాంత్, ప్రజ్ఞరాని, ఆశ్వినినైనా, విద్యార్థులు ప్రేరణ, నగిని, పల్లవి, సంజన, సృష్టి, సంధ్యారాణి తదితరులు, తిర్యాణిలో పీడీఎస్‌యూ నాయకులు విలాస్, తరుణ్, పల్లవీ, కావేరి, కార్తీక్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి: డీఈవో


సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14: విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను సాధించాలని డీఈవో అశోక్ అన్నారు. ఆదివారం డీఆర్సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం చక్కటి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యాశాఖ తరుపున ఉచిత కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులను వివిధ సమస్యలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా సైన్స్‌అధికారి మధుకర్, ఉపాధ్యాయులు తిరుపతయ్య, శ్రీశైలం, శ్యాంసుందర్, శాంతికుమారి, స్వామి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



నూతన గనుల ఏర్పాటుకు కృషి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 14: సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు కృషిచేస్తామని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీజనరల్ బిజనక్‌ప్రసాద్ అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయనమాట్లాడారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు, అధికారులు కలలిసి కట్టుగా పనిచేసినిర్దేశిత 70మిలియన్‌టన్నుల బొగ్గుఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉత్పత్తితో సంస్థకు రూ.4వేలకోట్లు లాభం వచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో యూనియన్ ఏరియాఉపాధ్యక్షుడు జెశంకర్‌రావు, జాతీయనాయకుడు సీహెచ్ భీంరావు, కేంద్ర కమిటీ నాయకులు గరిగె స్వామి, కలవేన శ్యామ్, అనిల్, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు


మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, ఏప్రిల్ 14: అంబేద్కర్ అందరివాడని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రీన్‌పార్కులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అన్నివర్గాలవారికి సంక్షేమఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పీఎం శ్యాంసుందర్, అధికారులు పాల్గొన్నారు. అలాగే సీఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జీఎం మనోహర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు రాజేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: జైపూర్ ఎస్టీపీపీలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీ బసివిరెడ్డి, అధికారులు, ఉద్యోగులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి పెగడపల్లిలో అంబేద్కర్ విగ్రహా నికి క్షీరాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆడిటోరియంలో పతాకాన్ని ఆవిష్కరించారు. జ్యోతిప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్‌కట్‌చేసి ఉద్యో గులు, అధికారులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఈడీ బసివిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి, సామాజిక, ఆర్థికవేత్త అని కొనియాడారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు భవానీ బసివిరెడ్డి, అధికారులు జేఎన్‌సింగ్, ప్రసాద్, సుధాకర్, సముద్రాల శ్రీని వాస్, ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు పంతుల, లైజనింగ్ అధికారి వెంకటయ్య, బీమా పాల్గొన్నారు.


జైపూర్ ఎస్టీపీపీలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో అధికారులు

రెబ్బెన: ఖైరిగూడ ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఖైరిగూడ ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, ఇంజనీర్ వీరన్న, గని మేనేజర్ ప్రవీణ్, సీనియర్ పీవో తదితరులు అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలువేశారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రెటరీ మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: రాజ్యాంగం రచించి దేశానికి దిశానిర్దేశం చేసినవ్యక్తి అంబేద్కర్ అని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జీఎం కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం పలుపోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, అధికారుల సంఘం నాయకుడు చంద్రశేఖర్, ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఎస్సి లైజనింగ్ అధికారి కిరణ్‌కుమార్, ఎస్టి లైజనింగ్ అధికారి బి రాము, తదితరులు పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ సెక్రెటరీజనరల్ జనక్‌ప్రసాద్ హాజరయ్యారు. జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, జిల్లా ఉపాధ్యక్షుడు జె నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా చిట్టీల దందా

● 5నుంచి 8శాతం వరకు వడ్డీ వసూలు


వడ్డీ వ్యాపారుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు(ఫైల్)

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 14: జిల్లాలో విచ్చలవిడిగా అనుమతులు లేని చిట్టీల దందా నిర్వహిస్తున్నారు. అమాయకుల ఇబ్బందులను ఆసరా చేసుకొని అధిక వడ్డీకి అప్పు ఇచ్చి వసూలు చేస్తున్నారు. బంగారు ఆభరణాలు, విలువైన డాంక్యుమెంట్లు, ప్రామిసరీనోట్లపై సంతకాలు పెట్టించుకొని ఈ దందాను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. ఈ వ్యాపారంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు బలవుతున్నాయి. వ్యాపారులు వీరిని పట్టి పీడిస్తున్నారు. జిల్లాలో ఆసిఫాబాద్, రెబ్బెన, కాగజ్‌నగర్, వాంకిడి మండలాల్లో శనివారం పోలీసులు ఏకకాలంలో సోదాలు చేసి రూ.23లక్షల నగదును, పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొని పలువురిపై కేసు నమోదు చేశారు.

తప్పించుకున్న బడా బినామీ వ్యాపారులు..

జిల్లాలో వడ్డీ వ్యాపారుల దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. మధ్యతరగతి ప్రజలు అప్పులు తీసుకొని వడ్డీ కట్టలేక పోతుండటంతో కొంతమంది వ్యాపారులు ఏకంగా చక్రవడ్డీ వేసి వసూలు చేస్తున్నారు. డబ్బులు చెల్లించక పోతే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇంతకాలం వీరి వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగింది. శనివారం పోలీసులు సోదాలు నిర్వహించటంతో చిట్టీ వ్యాపారులంతా ఉలిక్కిపడ్డారు. ఉదయం నుంచే ఏక కాలంలో దాడులు నిర్వహించటంతో వడ్డీ వ్యాపారులకు ఏమి చేయాలో తోచని పరిస్థితి ఏర్పడింది. కాగా, బడా బినామీ వ్యాపారులు ముందే జాగ్రత్త పడ్డారు. చిట్టీ తాలుకూ రికార్డులను మరో చోటికి మార్చారు. చిన్న వ్యాపారుల ఇళ్లలో సోదాలు నిర్వహించి మోపి బడా వ్యాపారులను వదిలేయడాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నారు. పోలీసులు సోదాలు నిర్వహించేందుకు ఇచ్చిన జాబితా ఎక్కడిది.? ఇందులో అంతా చిన్న వ్యాపారులుండటం.? పెద్ద వ్యాపారుల పేర్లు లేకపోవటంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రకరకాల వడ్డీ వ్యాపారులు లావాదేవీలు సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం చేబదులుగా అప్పు ఇస్తే అనుమతి అవసరం లేదు. వడ్డీ, చిట్టీల వ్యాపారం చేస్తే లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఎక్కువ శాతం ఈ లైసెన్సులు లేకుండానే దందాలు నిర్వహిస్తుంటారు. పోలీసులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బడా దందా చేసే వ్యాపారులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● ఎవరినీ ఉపేక్షించేది లేదు..
- శంకరయ్య, పట్టణ సీఐ



అనుమతులు లేని చిట్టీ, వడ్డీ వ్యాపారం నడుపుతున్న వారిని ఉపేక్షించేది లేదు. అందరి జాబితాను తీసుకున్నాం. దశలవారీగా దాడులు నిర్వహిస్తాం. ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేస్తాం.

ఘనంగా విగ్రహాల పునఃప్రతిష్ఠాపన

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14: కాగజ్‌నగర్ రాంమందిర్ ఆలయంలో ఆదివారం సీతారాముల విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు మహేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. అలాగే కళశపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

భక్తమార్కండేయ ఆలయ కమిటీ

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14: ఆసిఫాబాద్ పట్టణంలోని భక్తమార్కడేయ ఆలయకమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనుమండ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జంజిరాల శ్రీనివాస్‌ను నియమించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

దహెగాం, ఏప్రిల్ 14: మండలంలోని కల్వాడ గ్రామానికి చెందిన బండి రాజబాబుగౌడ్ కొన్నిరోజుల క్రితం మృతిచెందగా ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే హరీష్ బాబు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు. ఆయనవెంట బీజేపీ నాయకులు ఉన్నారు.